

హై సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి

ఆస్పత్రుల వద్ద రాత్రి వేళ పటిష్టమైన భద్రత, రక్షణ అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రధానంగా, పట్టణ కేంద్రాల్లో ఉండే ఆస్పతుల్లో రాత్రి పూట పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి. సెక్యూరిటీగా మెన్, ఉమన్ పోలీసులను ఏర్పాటు చేయాలి. సెక్యూరిటీ లేనందువల్ల రాత్రి వేళ మహిళలతోపాటు మేము కూడా బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించాల్సి వస్తోంది. డాక్టర్లు, వైద్య సిబ్బంది రక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నాం.

– డాక్టర్ వెంకట సుబ్బయ్య
(ప్రభుత్వ ఆస్పత్రి,కనిగిరి)



వైద్యసిబ్బందికి సెక్యూరిటీ కల్పించాలి

వైద్యసేవలు అందించి ప్రాణాలు కాపాడే డాక్టర్లపై హత్యాచారాలకు పాల్పడటం హేయమైన చర్య. కోల్‌కతా సంఘటనలు జరగకుండా వైద్యసిబ్బందికి ప్రభుత్వం చట్టపరమైన సెక్యూరిటీ కల్పించాలి. రోగులు, అటెండర్లు, ఇతర వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాలి. ప్రత్యేకంగా పోలీస్ ప్రొటెక్షన్, సీసీ కెమెరాలు వంటివి ఏర్పాటు చేయాలి. హాస్పిటల్ ముఖద్వారంలోనే లోపలికి వచ్చే వారి బయోడేటా తీసుకోవాలి. డాక్టర్లకు సపోర్టుగా మెడికల్ సిబ్బంది ఉండాలి. రాత్రివేళల్లో మహిళా పోలీసులను రక్షణగా ఏర్పాటు చేయాలి. ఎక్కడైనా అత్యాచారాలు జరిగితే నిందితులకు వెంటనే శిక్ష పడేలా కొత్త చట్టాలు తేవాలి.

– డాక్టర్ శివపార్వతి, ఈతముక్కల పీహెచ్‌సీ

క్లుప్తంగా

'దనుంజయ్' పుస్కకావిష్కరణ

కనిగిరి రూరల్: బుద్ధిజం, మానవ జాతికి బౌద్ధం ఎలా ఉపయోగం కలిగించింది, తన చిన్ననాటి పల్లెటూరి జీవిత చరిత్ర తదితర అంశాలపై డాక్టర్ మర్రి ధనుంజయుడు రచించిన ‘ధనుంజయ్’ అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. శనివారం స్థానిక సాయి సిద్ధార్థ హాస్పిటల్‌లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రచయిత డాక్టర్ మర్రి ధనుంజయుడు, డాక్టర్ బంకా అనురాధ, వైద్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ మర్రి ధనుంజయుడు దంపతులు ఎమ్మెల్యే ఉగ్రను ఘనంగా సన్మానించారు.

నేడు పోలేరమ్మ తిరునాళ్ల

పామూరు: మండల కేంద్రమైన పామూరులో ఆదివారం పోలేరమ్మ తిరునాళ్ల నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధి పశుపులేటి రఘురాం తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు, పొంగళ్లతో ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థులకు బహుమతులిస్తున్న ప్రత్యేకాధికారి విద్యాసాగర్

సీఎస్‌పురం(పామూరు): కేజీబీవీ విద్యాలయాలు పేద విద్యార్థులకు వరమని మండల ప్రత్యేకాధికారి పి.విద్యాసాగర్ తెలిపారు. స్థానిక కేజీబీవీలో శనివారం విద్యాలయం ఎస్‌ఓ షేక్.రేష్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గత విద్యా సంవత్సరంలో కేజీబీవీలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విద్యర్థినులు స్మృతి, భవాని, లావణ్య, శరణ్య, హారిక, సునీతకు ప్రోత్సాహక నగదు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కనిగిరి సీఐగా ఎస్‌కే ఖాజావలి



ఎస్‌కే ఖాజావలి

కనిగిరి రూరల్: కనిగిరి సీఐగా ఎస్‌కే ఖాజావలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన దాసరి వెంకటేశ్వరరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. సీఐ ఖాజావలి గతంలో నెల్లూరు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సీఐగా విధులు నిర్వహించారు. ఎన్నికల సమయంలో నెల్లూరు నుంచి ప్రకాశం జిల్లా దిశ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. సాధారణ బదిలీల్లో భాగంగా దిశ పోలీస్ స్టేషన్ నుంచి కనిగిరిలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఎస్‌కే ఖాజావలి మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తానని పేర్కొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్



తహసీల్దార్ రవి

సింగరాయకొండ: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ టి.రవి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2006 నుంచి కలెక్టరేట్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా సింగరాయకొండలో నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నకిలీ ఇళ్ల పట్టాలపై ఫిర్యాదులు వస్తే పరిశీలించి చర్యలు తీసుకుంటానని, అక్రమ లేఅవుట్లపై చర్యలు తప్పవన్నారు. నూతన తహసీల్దార్‌కు డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు, ఆర్ఐ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ శివ, కంప్యూటర్ ఆపరేటర్ విజయలక్ష్మి, వీఆర్‌ఓలు, సర్వేయర్లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కృష్ణాష్టమి సంబరం.. అమితోత్సాహం



ఐకిడ్స్ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు



ఉలవపాడులో కృష్ణాష్టమి వేడుకలు



సింగరాయకొండలో చిన్ని కృష్ణుని వేషధారణలో చిన్నారులు

కనిగిరి రూరల్/సింగరాయకొండ/ఉలవపాడు: కనిగిరి పట్టణంలోని పలు పాఠశాలల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికల వేషధారణలో సందడి చేశారు. ఉట్టి కొట్టే వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. స్థానిక ఐకిడ్స్ గ్లోబల్ స్కూల్లో వేడుకలను డైరెక్టర్ రజియా, ప్రిన్సిపాల్ షరీఫ్, ఆక్స్‌ఫర్డ్ స్కూల్లో కార్యక్రమాలను చైర్మన్ ఉన్నం భాస్కర్, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జి.బాల భాస్కర్‌రావు తదితరులు పర్యవేక్షించారు. సింగరాయకొండలో శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముందస్తు సంబరాలను వైభవంగా నిర్వహించారు. చిన్నారులకు శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉలవపాడులోని స్థానిక శ్రీసాయి హైస్కూల్లో విద్యార్థులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఉత్సాహంగా ఉట్టి కొడుతూ సందడి చేశారు. కార్యక్రమాన్ని కరస్పాండెంట్ వెంకటశేషమ్మ, ప్రిన్సిపాల్ మౌనిక పర్యవేక్షించారు.



కనిగిరిలో ఉత్సాహంగా ఉట్టి కొడుతున్న ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థినులు



ఉలవపాడులో ఉట్టి కొడుతున్న విద్యార్థులు

కొండపి తహసీల్దార్‌గా మురళి



బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ మురళి

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం తహసీల్దార్ పి.మురళి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు స్పెషల్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా కొండపి తహసీల్దార్‌గా నియమితులయ్యారు. నూతన తహసీల్దార్‌ను కార్యాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురళి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను కలవాలని సూచించారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



సిబ్బందితో కలిసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తున్న కొండపి సీఐ సోమశేఖర్

కొండపి(సింగరాయకొండ): కొండపిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సోమశేఖర్ హెచ్చరించారు. శనివారం ఆయన కొండపి ప్రధాన వీధుల్లో తిరుగుతూ దుకాణదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్న వాహనదారులకు జరిమానా విధించి, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. దుకాణాల ముందు ఇష్టారీతిగా వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలని వ్యాపారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. స్కూల్ బస్సుల డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సీఐ స్పష్టం చేశారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు



కలికవాయలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై మహేంద్ర

సింగరాయకొండ: గ్రామాల్లో పేకాట, కోడిపందేలు, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్సై బి.మహేంద్ర కోరారు. శనివారం ఆయన కలికవాయ, శానంపూడి గ్రామాల్లో పర్యటించారు. ఎస్సై మాట్లాడుతూ.. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే వారు ముందుగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వివాహ వేడుకలో మాజీ మంత్రి సురేష్



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలం జాళ్లపాలెం గ్రామంలో సూరా వెంకట నరసింహారెడ్డి, సుశీల దంపతుల చివరి కుమార్తె హేమలతా రెడ్డి, శివరామిరెడ్డి వివాహానికి మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. పెద్దకల్లగుంట గ్రామ సర్పంచ్ భువనగిరి సత్యనారాయణ(పంతులు), జాళ్లపాలెం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో 'దద్దాల'



కొత్తూరులో వివాహ వేడుకల్లో దద్దాల నారాయణ



ఎస్.గొల్లపల్లిలో వివాహ వేడుకల్లో..

కనిగిరి రూరల్: కనిగిరి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన వివాహ వేడుకలకు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్. మంజు భార్గవి దంపతులు హాజరయ్యారు. కనిగిరిలోని కొత్తూరులో అచ్చాల వారి వివాహ వేడుకకు, నేలటూరి గొల్లపల్లిలో బైలడుగు వెంకటేశ్వర్లు కుమార్తె గౌరి వివాహానికి, జమ్మలమడకలో మితికాల వారి వివాహ వేడుకల్లో దద్దాల దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, నాయకులు గుంటక తిరుపతిరెడ్డి, అచ్చాల శ్రీనివాసులరెడ్డి, అచ్చాల అంజిరెడ్డి, గొబ్బిళ్ల శ్రీను, సంగటి మహేంద్ర, తమ్మినేని రమణారెడ్డి, యలకృష్ణారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, సైకం ఏడుకొండలురెడ్డి, కాసుల రాయుడు, దాసరి మాల్యాద్రి, వేల్పుల వెంకట్రావ్, పల్లపాటి మధు, సత్య,నాగిరెడ్డి,మల్లికార్జున, రత్తయ్య, పాల్గొన్నారు.

వైద్యురాలిపై హత్యాచారం అమానుషం



కనిగిరిలో కొవ్వొత్తుల ర్యాలీలో ఉపాధ్యాయులు

- కొవ్వొత్తుల ర్యాలీలో యూటీఎఫ్ నాయకులు

కనిగిరి రూరల్: కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ ఆస్పత్రిలో ఇటీవల ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి పాల్పడటం అమానుషమని యూటీఎఫ్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. కనిగిరిలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు వి.మాలకొండారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్‌కే ఖాజా రహ్మతుల్లా మాట్లాడుతూ.. మహిళల భద్రతకు కఠిన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రైనీ డాక్టర్ హత్యచార ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. సంఘ నాయకులు పట్నం నరసింహారావు, మీగడ వెంకటేశ్వరరెడ్డి, కృష్ణమూర్తి, ఎం.రాము, మల్లికార్జున, జీవీ సుబ్బరత్నం, కల్పన, స్వప్న, బషీరున్నిసా, ఉమామహేశ్వరి, నాలుగు మండలాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ.359



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం అత్యధిక ధర కేజీ రూ.359 పలికింది. కారుమంచి క్లస్టర్ రైతులు 768 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 689 కొనుగోలయ్యాయి. కనిష్ట ధర రూ.205, సరాసరి ధర రూ.309.73 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 46 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలి

కొండపి(సింగరాయకొండ): పొగాకు గ్రేడింగ్ సమయంలో అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ సూచించారు. అవగాహన అనంతరం నిర్వహించిన వేలంలో అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, పైడిపాడు గ్రామాల రైతులు 1201 బేళ్లు వేలానికి తీసుకురాగా 1090 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 111 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.358, కనిష్ట ధర రూ.204, సరాసరి ధర రూ.312.57 పలికింది. వేలంలో 14 మంది వ్యాపారులు పాల్గొన్నారు.



కొండపిలో వేలం నిర్వహిస్తున్న సునీల్ కుమార్

వైభవంగా కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ప్రత్యేక అలంకరణలో సీతా, రామ, లక్ష్మణ, హనుమంత మూలవిగ్రహమూర్తులు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

పామూరు: మండలంలోని తిరగలదిన్నె వద్ద నూతనంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో సీతా, రామ, లక్ష్మణ, హనుమంత మూల విగ్రహమూర్తుల ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం అర్చకుల వేద మంత్రాల నడమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి, లక్ష్మీ, మూలమంత్ర హోమాలు, శాంతి కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

బీడు భూముల వివరాలు నమోదు చేయండి



మాట్లాడుతున్న ఏఓ సుధాకర్

సింగరాయకొండ: ప్రభుత్వ రికార్డుల ప్రకారం మండలంలో 1,900 ఎకరాల బీడు భూములు ఉన్నాయని వీటి వివరాలను నమోదు చేయాలని వ్యవసాయాధికారి సుధాకర్ తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శనివారం బీడు భూముల వివరాల నమోదుపై రెవెన్యూ సిబ్బందికి నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఏఓ సుధాకర్ మాట్లాడుతూ.. మండలంలో ఐదేళ్లుగా సాగు చేయని భూముల వివరాలు, ఎన్నో ఏళ్లుగా సాగు చేయని భూముల వివరాలను వేర్వేరుగా నమోదు చేయాలని సూచించారు.. ఈ భూములకు సంబంధించి సర్వే నెంబర్లు, యజమాని వివరాలను నమోదు చేయాలని సూచించారు. వీఆర్‌ఓ, వీఏఏ, గ్రామ సర్వేయర్ ఒక బృందంగా ఏర్పడి ఈనెల 30వ తేదీలోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు, వీఆర్‌ఓ, వీఏఏ, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

డ్రెయినేజీలు ఆక్రమిస్తే చర్యలు



డీప్ బోర్‌వెల్‌కు మరమ్మతులు చేయిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: డ్రెయినేజీలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ హెచ్చరించారు. పట్టణంలోని ఓవీ రోడ్డు, ఒంగోలు బస్టాండ్ రోడ్డు ఏరియాలో శనివారం ఆయన పర్యటించారు. పట్టణంలోని డ్రెయినేజీల్లో పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం

పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు. స్థానిక 11వ వార్డులోని టకారిపాలెంలో డీప్‌బోర్‌కు శనివారం మరమ్మతులు చేయించారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో నూతన బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, అవసరమైన చోట ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తామని తెలిపారు. ఆయన వెంట వార్డు ఎమినిటీస్ సెక్రటరీ ఎస్‌కే షంషీర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ షరీఫుద్దీన్, మున్సిపల్, వాటర్ లైన్ సిబ్బంది ఉన్నారు.

31న సర్వసభ్య సమావేశం

కొండపి(సింగరాయకొండ): స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 31న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి శనివారం తెలిపారు. ఎంపీపీ స్వప్న కుమారి అధ్యక్షతన నిర్వహిస్తున్న సర్వసభ్య సమావేశానికి అజెండాలో తెలిపిన అంశాలపై పూర్తి సమాచారంతో రావాలని అధికారులకు సూచించారు.